

## నేడు పాతపట్నంలో..

పాతపట్నంలో మంగళవారం లోకేశ్ శంఖారావం యాత్ర నిర్వహించనున్నారు. ఉదయం 10.15 గంటలకు టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ ప్రసంగిస్తారు. అనంతరం ఎంపీ రామ్మోహన్‌నాయుడు, జనసేన జిల్లా అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్ మాట్లాడతారు. 10.35 గంటలకు లోకేష్ ప్రసంగిస్తారు. 10.56 గంటలకు పార్టీ కేడర్‌తో ముఖాముఖీ ఉంటుంది. 11.30 గంటలకు పార్టీకేడర్‌కు 'బాబు సూపర్-6' కిట్లను అందజేసి.. అనంతరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీఎమ్మెల్యే కలమట వెంకటరమణతో కలసి కార్యకర్తలు, నాయకులతో ప్రతిజ్ఞ చేయిస్తారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ, కురుపాం నియోజకవర్గాల్లోని సభల్లో పాల్గొనున్నారు.



శ్రీకాకుళం సభలో మాట్లాడుతున్న నారా లోకేశ్

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపడుతున్న శంఖారావం యాత్ర ఉత్సాహంగా కొనసాగుతోంది. తొలిరోజు ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో సభలు విజయవంతమయ్యాయి. రెండో రోజు సోమవారం నరసన్నపేట, శ్రీకాకుళం, ఆమదాలవలస నియోజకవర్గాల్లో శంఖారావం యాత్ర నిర్వహించగా.. ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. వైసీపీ అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయని, రానున్నది టీడీపీ-జనసేన ప్రభుత్వమేనంటూ లోకేశ్ భరోసా ఇచ్చారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి తాను ప్రత్యేక బాధ్యత వహిస్తానంటూ స్పష్టం చేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టనున్న అభివృద్ధి పనులు, అమలు చేయనున్న పథకాల గురించి వివరిస్తూ ప్రజల భవిష్యత్‌కు గ్యారెంటీ ఇచ్చారు.


శ్రీకాకుళంలో లోకేశ్‌కు గజమాలతో ఆహ్వానం

# సిక్కోలులో సెజ్

## అధికారంలోకి రాగానే ఏర్పాటు చేస్తాం

- పరిశ్రమలను ఇక్కడికే తీసుకుని వస్తాం
- యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు
- జిల్లా నుంచి వలసలు నివారిస్తాం
- నదుల అనుసంధానం పూర్తి చేస్తాం
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్


శ్రీకాకుళంలో శంఖారావం సభకు హాజరైన ప్రజలు, టీడీపీ-జనసేన శ్రేణులు

(ఆంధ్రజ్యోతి-శ్రీకాకుళం)

'ఎన్నెన్నో చెప్పి అధికారంలోకి వచ్చారు. గద్దెనెక్కగానే అవన్నీ మర్చిపోయారు. దోచుకోవడమే పరమావధిగా పెట్టుకున్నారు. జిల్లా ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారు. మోసం చేశారు. మేము అధికారంలోకి రాగానే ఇక్కడ సెజ్ ఏర్పాటు చేస్తాం. పరిశ్రమలను ఇక్కడికే తీసుకుని వస్తాం. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. సిక్కోలు నుంచి వలసలు నివారిస్తాం' అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. 'శంఖారావం' కార్యక్రమంలో భాగంగా సోమవారం నరసన్నపేట, శ్రీకాకుళం, ఆమదాలవలస నియోజకవర్గాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. జిల్లాలో నదుల అనుసంధానానికి తట్టెడు మట్టి కూడా మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేలు వేయలేకపోయారని, టీడీపీ-జనసేన కార్యకర్తలు రాబోయే రెండు నెలలుపాటు ప్రజల్లోకి వెళ్లి వైసీపీ అరాచకాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

'టీడీపీ ప్రభుత్వ హయాంలో శ్రీకాకుళం, ఆమదాలవలస, నరసన్నపేట నియోజకవర్గాలను రూ.3600 కోట్లతో అభివృద్ధి చేశాం. జగన్ పాదయాత్రలో జిల్లాకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. నాగావళి కరకట్ట పనులకు తట్టెడు మట్టి వేయలేకపోయారు. ఆమదాలవలస చక్కెర కర్మాగారాన్ని తెరిపిస్తామని హామీ ఇచ్చి.. విస్మరించారు. విశాఖ రైల్వే జోన్‌కు కనీసం 53 ఎకరాలు భూమి కూడా ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ప్రైవేటు వ్యక్తులతో జగన్ ఒప్పందం చేసుకుని స్టీల్‌ప్లాంట్‌నే విక్రయించాలని చూస్తున్నారు. టీడీపీ, జనసేన అధికారంలోకి రాగానే నదుల అనుసంధానాన్ని పూర్తిచేస్తాం. నాగావళి నదిపై, వంశధార నదిపై పురుషోత్తపురం వద్ద వంతెనలు ఏర్పాటు చేస్తాం. పరిశ్రమలు తీసుకువచ్చి స్థానికంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం' అని హామీ ఇచ్చారు. తమ మధ్య చిచ్చు పెట్టేందుకు పేటీఎం బ్యాచ్‌లు ప్రయత్నిస్తున్నాయని, టీడీపీ, జనసేన కలిసి సైకో పాలనను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గ ఇన్‌ఛార్జిలతో కార్యకర్తలు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్, పార్లమెంట్ సభ్యులు రామ్మోహన్‌నాయుడు, మాజీమంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, శ్రీకాకుళం మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, టీడీపీ జోన్ 1 కో ఆర్డినేటర్ దామచర్ల సత్య, మీడియా కో ఆర్డినేటర్ బీవీ వెంకటరాముడు, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు గొండు శంకర్, జనసేన జిల్లా అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్, శ్రీకాకుళం టీడీపీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, వేలాదిగా కార్యకర్తలు పాల్గొన్నారు. శ్రీకాకుళంలో సభ అనంతరం సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు గొండు శంకర్.. గజమాలతో నారా లోకేశ్‌ను సత్కరించారు.

## ఈ ముగ్గురూ దోచుకోవడం తప్ప ఏం చేశారు?

'నరసన్నపేట ఎమ్మెల్యే చేసేదంతా అధర్మమే. అంగన్‌వాడీ, షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులు అడ్డగోలుగా అమ్ముకున్నారు. శ్రీకాకుళంలో మంత్రి, కుటుంబ సభ్యులు రూ.కోట్ల భూములు కొట్టేశారు. ఆమదాలవలసలో మైన్స్ పేరిట వందల ఎకరాలు రాయించుకున్నారు. ఈ ముగ్గురు దోపిడీ తప్ప మరేమీ చేయలేదు. మేం అధికారంలోకి రాగానే విచారణ జరిపిస్తాం. తప్పకుండా చర్యలు తీసుకుంటాం' అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు.
(ఆంధ్రజ్యోతి-శ్రీకాకుళం)

- నరసన్నపేటలో పోస్టులు అడ్డగోలుగా అమ్ముకున్నారు
- శ్రీకాకుళంలో 23 ఎకరాలు మంత్రి కుటుంబీకులు కొట్టేశారు
- ఆమదాలవలసలో రూ.కోట్లు కూడబెట్టేసుకున్నారు
- మేం అధికారంలోకి రాగానే విచారణ జరిపి చర్యలు: లోకేశ్

● అధర్మాన.. దాసు

నరసన్నపేట, ఫిబ్రవరి 12: 'నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్. ఆయన పేరులో ధర్మాన ఉంది కానీ, ఆయన చేసే పనులన్నీ అధర్మమే. వైసీపీ పాలనలో నియోజకవర్గాన్ని దోచుకున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. సోమవారం నరసన్నపేట మండలం జమ్మూజంక్షన్ వద్ద నిర్వహించిన శంఖారావం యాత్రలో ఆయన మాట్లాడారు. 'టీడీపీ హయాంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు వేశాం. రూ.1,200 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం. 2019లో నరసన్నపేట ప్రజలు ఎమ్మెల్యేగా కృష్ణదాస్ గెలిపించగా.. నియోజకవర్గానికి ఒక్క అభివృద్ధి కార్యక్రమమైనా చేశారా' అని లోకేశ్ ప్రశ్నించారు. 'కృష్ణదాస్.. అంగన్‌వాడీ, షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులు అడ్డగోలుగా అమ్ముకున్నారు. సొంతపార్టీ కార్యకర్తలపైనే తిరిగి కేసులు పెడుతున్నారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు కబ్జా చేస్తున్నారు. నరసన్నపేటలో ఎర్రన్నాయుడు పేరుతో నిర్మించిన పార్కును ధ్వంసం చేశారు. టీడీపీ కార్యకర్తకు చెందిన ఉణ్న వెంకటేశ్వరరావు షాపింగ్ కాంప్లెక్స్‌ను తొలగించారు. గతంలో డిప్యూటీ సీఎంగా పనిచేసినా.. ఆ స్థాయిలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదు. ఒక్క రోడ్డు కూడా వేయలేదు. ఒక్క ఇల్లు కూడా కట్టలేదు. ప్రాజెక్టు కూడా పూర్తిచేయని అసమర్థుడు' అని లోకేశ్ పేర్కొన్నారు.

● టీడీపీలో అధికారంలో వస్తే.. 'బొంతు లిఫ్ట్ ఇరిగేషన్, వంశధార ప్రాజెక్టు పనులు, గార వంతెన పూర్తి చేస్తాం. శ్రీముఖలింగం ఆలయ అభివృద్ధికి వ్యక్తిగతంగా బాధ్యతగా తీసుకుంటాను' అని లోకేశ్ భరోసా ఇచ్చారు. తాను పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్న సమయంలో శ్రీముఖలింగం రక్షితనీటి పథకానికి నిధులు మంజూరు చేయగా.. వైసీపీ అధికారంలో వచ్చిన తర్వాత పనులు పూర్తిచేయలేని చేతకాని ప్రభుత్వం ఇదని ధ్వజమెత్తారు. టీడీపీ అధికారంలోకి రాగానే రెడ్‌బుక్‌లో ఉన్న ప్రతి ఒక్కరిని బయటకు తీస్తానని హెచ్చరించారు.

● శ్రీకాకుళం నియోజకవర్గానికి ధర్మాన ప్రసాదరావు ఎమ్మెల్యేగా, మంత్రిగానూ ఉన్నారు. ఆయన కుమారుడు ఇసుక దోపిడీ తప్ప.. నియోజకవర్గానికి చేసిందేమిటంటూ లోకేశ్ ప్రశ్నించారు. టీడీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధి గురించి శ్వేతపత్రం విడుదల చేయగలమన్నారు. వైసీపీ పాలనలో కనీసం రోడ్లపై గుంతలను కూడా పూడ్చలేదని.. సావిత్రీపురం వద్ద 23 ఎకరాలను మంత్రి, ఆయన కుటుంబ సభ్యులు కొట్టేశారని ఆరోపించారు.

● ఆమదాలవలస నియోజకవర్గంలో టీడీపీ, జనసేన కార్యకర్తలపైనా అక్రమ కేసులు బనాయించారు. అక్రమాలకు పాల్పడిన వారి వివరాలను రెడ్‌బుక్‌లో రాసుకున్నానని వెల్లడించారు. మంత్రులు ఇసుకను, కొండలను కొల్లగొట్టేసి ఆస్తులను కూడబెట్టుకుంటున్నారని.. అధికారంలోకి వచ్చాక జ్యుడిషియల్ విచారణ చేసి చర్యలు తీసుకుంటామని లోకేశ్ తెలిపారు. స్పీకర్ తమ్మినేని సీతారాంను ఉద్దేశించి.. మైన్స్‌తోపాటు వందల ఎకరాలను బలవంతంగా కొడుకు పేరుతో రాయించుకున్నారని ఆరోపించారు. రూ.300 కోట్లను ఇసుకలో దోచుకున్నారని పేర్కొన్నారు. ఆమదాలవలస నియోజకవర్గంలో అభివృద్ధి పనులకోసం ఏనాడైనా జగన్‌ను స్పీకర్ అడిగారా? అని సభలో లోకేశ్ ప్రస్తావించారు. కనీసం ఒక్కరోడ్డయినా మంజూరు చేయించుకున్నారా, అభివృద్ధి పై చర్చకు సిద్ధమా? అంటూ ప్రశ్నించారు.




శ్రీకాకుళం, నరసన్నపేట, ఆమదాలవలసలో వేదికలపై లోకేశ్‌తో టీడీపీ-జనసేన శ్రేణులు

## సైకో చర్యలను తిప్పికొట్టాలి

● ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు

అరసవల్లి/ శ్రీకాకుళం అర్బన్, ఫిబ్రవరి 12: 'టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పూర్తి సన్నద్ధతతో పనిచేయాలి. సైకో జగన్ చర్యలను తిప్పి కొట్టాలి' అని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు పిలుపునిచ్చారు. సోమవారం శ్రీకాకుళంలోని శంఖారావం యాత్రలో ఆయన మాట్లాడుతూ.. 'జగన్ పాలనలో జిల్లావాసులకు కష్టాలు.. కన్నీళ్లే మిగిలాయి. ఐదేళ్లుగా ఉపాధి లేక వలసలు పోతున్నారు. ఎందరో వలస కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రాజెక్టులు పూర్తిచేయడం లేదు. కాలువలు బాగు చేయక రైతులు సాగునీటికి ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. శ్రీకాకుళం-ఆమదాలవలస రోడ్డు నిర్మాణం కోసం టీడీపీ హయాంలో రూ.33 కోట్లు మంజూరు చేసినా.. ఇప్పటికీ పనులు పూర్తిచేయలేదు. ఈ రోడ్డు విషయంపై మంత్రి ధర్మాన, స్పీకర్ తమ్మినేని వంతులు వేసుకుని మరింత అధ్వాన్న స్థితికి తీసుకువచ్చారు. కేఆర్ స్టేడియం నిర్మాణం పూర్తిచేస్తామని మంత్రి ధర్మాన హామీ ఇచ్చి.. దానిని విస్మరించారు. పాత్రునివలసలో క్రీడాపార్కు హామీ కూడా అటకెక్కింది' అని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సిక్కోలులో పారిశ్రామిక జోన్, సెజ్‌లను ఏర్పాటు చేస్తామని ఎంపీ తెలిపారు. జిల్లా ప్రజలకు ఉపాధి కల్పించి వలసలు నివారిస్తామని హామీ ఇచ్చారు. చంద్రబాబు సహకారంతో సిక్కోలును అభివృద్ధి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. లోకేశ్ అన్న శంఖారావంతో టీడీపీ-జనసేన శ్రేణుల్లో మరింత ఉత్సాహం పెరిగిందన్నారు. జగన్ పని అయిపోయిందని, రానున్నది టీడీపీ-జనసేన ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కార్యకర్తలు, నేతలు మరింత క్రమశిక్షణ, ఐక్యమత్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.


ఆమదాలవలసలో సభకు హాజరైన ప్రజలు, టీడీపీ-జనసేన శ్రేణులు

## నిందితులను శిక్షించాలి

- శంకరరావుపై దాడికి నిరసనగా భారీ ర్యాలీ
- న్యాయం చేయాలంటూ ఏఎస్పీకి వినతిపత్రం

శ్రీకాకుళం క్రైం, ఫిబ్రవరి 12: తన భర్తపై హత్యాయత్నానికి పాల్పడిన వారిని శిక్షించాలని ఎచ్చెర్ల వైస్ ఎంపీపీ, వైసీపీ నేత జరుగుళ్ల శంకరరావు భార్య విజయకుమారి జిల్లా పోలీసు యంత్రాంగాన్ని కోరింది. శంకరరావుపై దాడి జరిగి మూడు రోజులవుతున్నా కేసులో ఎటువంటి పురోగతి లేదు. ఈ నేపథ్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శ్రీకాకుళంలో సోమవారం భారీ ర్యాలీ చేశారు. ఏడురోడ్ల కూడలి నుంచి జిల్లా పోలీసు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. శంకరరావుకు న్యాయం చేయాలని, నిందితులను పట్టుకుని శిక్షించాలని నినాదాలు చేశారు. ఈ మేరకు ఏఎస్పీ డి.ప్రేమ్‌కాజల్‌కు విజయకుమారి వినతిపత్రాన్ని అందజేశారు. తన భర్తను ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, ఎంపీపీ మొదలవలస చిరంజీవులు వేధింపులకు గురిచేశారని తెలిపారు. హత్యాయత్నానికి కూడా పూనుకోవడం తీవ్ర భయాందోళనకు గురిచేసిందన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నామని, న్యాయం చేస్తామని ఏఎస్పీ భరోసా ఇచ్చారు.


శ్రీకాకుళంలో ర్యాలీ చేస్తున్న శంకర్ కుటుంబ సభ్యులు, వైసీపీ శ్రేణులు

## ప్రజలకు అందుబాటులో ఉంటా

- స్టేషన్ స్థాయిలోనే న్యాయం జరిగేలా చూస్తా
- మావోయిస్టుల కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి
- గంజాయి సాగు, రవాణాను నియంత్రిస్తాం
- రేంజ్ డీఐజీ విశాల్ గున్ని



విశాఖపట్నం, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): న్యాయం కోసం వచ్చే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని విశాఖ రేంజ్ డీఐజీ విశాల్‌గున్ని అన్నారు. డీఐజీగా సోమవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన తరువాత విలేకరులతో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ స్థాయిలోనే ప్రజలకు న్యాయం జరిగేలా చేయడమే తన ప్రథమ కర్తవ్యమన్నారు. ఆ విధంగా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానన్నారు. రేంజ్ పరిధిలో ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి అన్ని విభాగాలను పటిష్ఠ పరిచేందుకు కృషిచేస్తానన్నారు. పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాల్లో మావోయిస్టుల కదలికలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తానని, ఏజెన్సీలో గంజాయి నిర్మూలనకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు విఘాతం లేకుండా చర్యలు తీసుకుంటామని, నిబంధనలకు లోబడి పనిచేస్తూ ముందుకు వెళతామని చెప్పారు. సామాజిక మాధ్యమాల ప్రాధాన్యం పెరిగిన నేపథ్యంలో కథనాలు ప్రచురించే ముందు వివరణ తీసుకోవాలని మీడియాను కోరారు. సోషల్ మీడియాలో కొందరు అత్యుత్సాహం ప్రదర్శించి కథనాలు పోస్టు చేయడం వల్ల ప్రజలు అయోమయానికి గురవుతున్నారన్నారు. అందువల్ల ఒకటికి, రెండుసార్లు నిర్ధారణ చేసుకోవాలని విశాల్‌గున్ని అన్నారు. కాగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అన్ని జిల్లాల ఎస్పీలు, ఇతర అధికారులు మర్యాద పూర్వకంగా ఆయన్ను కలిశారు.


కార్యకర్తలతో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

## రెండు నెలలే కీలకం

- పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి: అచ్చెన్నాయుడు

నందిగాం, ఫిబ్రవరి 12: రానున్న రెండు నెలలు కీలకమని, పార్టీ అమలు చేయనున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు కార్యకర్తలకు సూచించారు. సోమవారం నందిగాం మండలంలో ఆయన పర్యటించారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో అమలుచేసిన పథకాలన్నీ పునరుద్ధరిస్తామన్నారు. ఈ విషయాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేసి అఖండ మెజార్టీకి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పి.అజయ్ కుమార్, పి.చంద్రశేఖర్, ఎం.బాలకృష్ణ, కె.ప్రసాదరావు, మదన్‌గౌడ్, రామారావు రెడ్డి, ఉమామహేష్, మోహనరావు, ధర్మారావు, ఎం.సింహాచలం, ఎస్.తిరుపతిరావు, బి.గిరి, ఎం.మోహనరావు పాల్గొన్నారు.

## బీఎల్‌వో సస్పెన్షన్

- మరో ఇద్దరు అధికారులకు షోకాజ్
- నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు
- కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్

ఎచ్చెర్ల/కలెక్టరేట్, ఫిబ్రవరి 12: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు ఓ బీఎల్‌వోపై సస్పెన్షన్ వేటు పడింది. మరో ఇద్దరు అధికారులకు కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్ సోమవారం షోకాజ్ నోటీసులు జారీచేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. వివరాల్లోకి వెళితే.. ఎచ్చెర్ల మండలం ఎస్ఎంపురం పంచాయతీ పోలీసుక్వార్టర్స్ శిథిలావస్థకు చేరుకుంది. ఇక్కడి పోలీసు సిబ్బంది క్వార్టర్స్ ఖాళీ చేసి.. సమీపంలోని వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు. కాగా.. పోలీసు క్వార్టర్స్‌లోని పోలింగ్ బూత్ 254లో ఓటరు జాబితాలో తప్పిదాలు జరిగాయని కలెక్టర్‌కు ఫిర్యాదులు వచ్చాయి. క్వార్టర్స్‌లో లేకపోయినా 250 మంది పేర్లు ఈ జాబితాలో ఉన్నట్టు ఆరోపణలున్నాయి. దీనిపై కలెక్టర్ విచారణకు ఆదేశించారు. ఎస్.ఎం.పురం గ్రామసచివాలయం విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ పి.రవికుమార్(బీఎల్‌వో) విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు గుర్తించారు. ఆయనను కలెక్టర్ సస్పెండ్ చేశారు. అప్పటి తహసీల్దార్ టి.సత్యనారాయణ, సూపర్‌వైజర్ ప్రేమ్‌కుమార్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.



లోకేశ్ బొకే ఇస్తున్న ఉమ్మడి జిల్లాల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గొండు శంకర్

# రెండో రోజూ సక్సెస్

● శంఖారావంలో ఉత్సాహంగా పాల్గొన్న కేడర్ ● సమస్యలపై వినతులు స్వీకరించిన లోకేశ్

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన శంఖారావం రెండో రోజూ జిల్లాలో విజయవంతమైంది. సోమవారం నరసన్నపేట, శ్రీకాకుళం, ఆమదాలవలస నియోజకవర్గాల్లో చేపట్టిన శంఖారావం సభల్లో పార్టీ కేడర్ ఉత్సాహంగా పాల్గొంది. దీంతో నేతల్లోనూ జోష్ నింపింది. ఈ మూడు నియోజకవర్గాల్లోని అన్ని మండలాల నుంచి టీడీపీ నేతలు, కార్యకర్తలు, జనసేన నేతలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దీంతో సభా ప్రాంగణాలు కిటకిటలాడాయి. వివిధ గ్రామాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శంఖారావం యాత్ర ఉత్సాహంగా సాగడంతో టీడీపీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

నరసన్నపేట సభకు వచ్చిన జనం



## వైసీపీని బంగాళాఖాతంలో కలిపేందుకు సిద్ధంకండి

**ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు**



**ఆమదాలవలస:** రానున్న ఎన్నికల్లో వైసీపీని బంగాళాఖాతంలో కలిపేందుకు సిద్ధంగా ఉండాలని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఆమదాలవలసలో కూన రవికుమార్ పులిలా పోరాడుతున్నారని, నియోజకవర్గంలో పసుపు తప్ప మరో జెండా కనబడే పరిస్థితి లేదన్నారు. తమ్మినేని సీతారాంను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేశారని ఆరోపించారు. ఎన్నో రకాల ఇబ్బందులుపడుతూ శంఖారావంతో లోకేశ్ మన ముందుకు వచ్చారన్నారు. రవికుమార్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బస్‌కాంప్లెక్స్, టిడ్కో ఇళ్లు, రహదారులు అభివృద్ధి జరిగాయన్నారు. ఆమదాలవలసకు ప్రస్తుతం సీతారాంతో పాటు ముగ్గురు సూపర్ ఎమ్మెల్యేలు పనిచేస్తున్నారని, ముగ్గురు హుండీలను ఏర్పాటు చేసుకొని కలెక్షన్ వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రెండు నెలల్లో వచ్చే ఎన్నికల్లో సైకిల్ పవర్ ఆమదాలవలస ప్రజలు చూపాలని కోరారు. అధికారంలోకి వచ్చాక ఆమదాలవలస రైల్వే స్టేషన్‌ను ప్రధాన స్టేషన్‌గా తీర్చిదిద్దుతామన్నారు. వంశధార ప్రాజెక్టుకు బొడ్డేపల్లి రాజగోపాలరావు పేరు పెట్టాలని పార్లమెంట్‌లో గళమెత్తానన్నారు. ఆమదాలవలస సుగర్‌ఫ్యాక్టరీ తెరిపిస్తామన్న వారు కనిపించకుండాపోయారన్నారు.

### టీడీపీ పాలన స్వర్ణయుగం

**నరసన్నపేట:** టీడీపీ పాలన కాలంలో నరసన్నపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, నాడు స్వర్ణయుగంలా ఉండేదని, అయితే ప్రస్తుత వైసీపీ నేతలు నిర్లక్ష్యం చేశారని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే రానున్న ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. టీడీపీ-జనసేన కూటమి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. భూసర్వేలో కొలతరాళ్లపై, రైతుల పాస్‌పుస్తకాలపై బొమ్మ వేసుకున్న సీఎం జగన్‌ను మరలా గెలిపిస్తే మీ ఆస్తులు కూడా నావేనని అందుకు నాబొమ్మ ఉందని లాక్కోవడం ఖాయమన్నారు.

### లోకేశ్‌కు విన్నపాలు..



లోకేశ్‌కు వినతిపత్రం ఇస్తున్న దివ్యాంగ సంఘ ప్రతినిధులు

**నరసన్నపేట:** సీఎం జగన్ అధికారంలో వచ్చిన తరువాత రోడ్డున పడ్డామని, టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆదుకోవాలని మీసేవ నిర్వాహకులు కోరారు.

● కొందరు నకిలీ ధ్రువపత్రాలతో దివ్యాంగులుగా చెలామణి అవుతున్నారని, దీంతో అసలైన దివ్యాంగులకు అన్యాయం జరుగుతుందని, న్యాయం చేయాలని, అంత్యోదయ కార్డులివ్వాలని, బ్యాక్‌లాగ్ పోస్టుల్లో దివ్యాంగులకు అవకాశం కల్పించాలని ఆ సంఘ నేతలు వినతిపత్రం అందించారు.

● వంశధార కాలువలో గుర్రపుడెక్క పెరిగిపోవడంతో సాగునీరందక ఇబ్బందులు ఎదురవు తున్నాయని, రైతుల సమస్యలను పరిష్కరించాలని జమ్ము గ్రామ రైతు రెడ్డి సతీష్, స్థానిక సంస్థను బలోపేతం చేయాలని మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు తదితరులు వినతులిచ్చారు.

● విశ్వబ్రాహ్మణులు నిరాదరణకు గురవుతున్నారని, వారి సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘ నాయకులు లక్కోజి రామకృష్ణ, మున్నా కోరారు. సహారా ఇండియా బాధితులకు న్యాయం చేయాలని ఏజెంట్లు వినతి పత్రం అందించారు.

● గోపాలమిత్రలకు వైసీపీ ప్రభుత్వం అన్యాయం చేసిందని, వారిని ఆదుకోవాలని, యాదవులను బీసీ డీ నుంచి బీసీ-ఏ కి మార్చాలని, ప్రకృతి వైపరీత్యాలలో మృతి చెందిన గొర్రెలు కాపలాదారులకు రూ.15 లక్షలు బీమా కల్పించాలని యాదవ సంఘ నాయకులు కోరారు. అందరి సమస్యలను సావధానంగా విన్న లోకేశ్ టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాలకు అండగా ఉంటా మని హామీ ఇచ్చారు.

**అరసవల్లి/క్రైమ్:** ఇస్లాం బ్యాంకు ద్వారా మైనార్టీల జీవితాల్లో మార్పు తీసుకురావాలని, ప్రస్తుత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని, టీడీపీ అధికారంలోకి వస్తే తమ సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని లోకేశ్‌ను పలువురు కోరారు.

● జగన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన ఏపీ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలని జిల్లా టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో న్యాయవాదులు లోకేశ్‌కు వినతిపత్రం అందించారు.

● ఉత్తరాంధ్రలోని తెలగ కులస్థులను బీసీ జాబితాలో చేర్చి న్యాయం చేయాలని ఆ వర్గ ప్రతినిధులు లోకేష్‌ను కోరారు.

● టీటీడీ బోర్డు సభ్యురాలిగా పద్మశాలీలకు అవకాశం కల్పించాలని, 50 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ సదుపాయం కల్పించాలని జిల్లా పద్మశాలీ సంఘ సభ్యులు కోరారు.

● తమకు రాజకీయంగా తగిన ప్రాధాన్యత కల్పించాలని, ఓబీసీ జాబితాలో చేర్చేందుకు కృషి చేయాలని కళింగ కోమట్ల సంఘం ప్రతినిధులు కోరారు.

● సొండి కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చడంతో పాటు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ఆదుకో వాలని సంఘం ప్రతినిధులు కోరారు.

### లోకేశ్ దృష్టికి మత్స్యకార సమస్యలు



**సంతబొమ్మాళి:** మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని మత్స్యకార టీడీపీ నాయకులు వారాధి చంటి, సూరాడ ధనరాజ్ కోరారు. ఈ మేరకు నరసన్నపేటలో లోకేశ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. మత్స్యకారుల సంక్షేమాన్ని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత న్యాయం చేయాలని కోరారు. లోకేశ్ కలిసిన వారిలో జిల్లా మత్స్య కార సహకార సంఘ మాజీ అధ్యక్షుడు నర్సింగరావు, భీమారావు, కొర్లయ్య, కోటేశ్వరరావు తదితరులున్నారు.



నరసన్నపేట: విక్టరీ సింబల్ చూపుతున్న మహిళలు తదితరులు



టీడీపీ కేడర్ నూతనోత్సాహం



శ్రీకాకుళంలో పార్టీ కేడర్‌కు అభివాదం చేస్తున్న నారా లోకేశ్





**నరసన్నపేట:** నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కుటుంబ సభ్యులతో లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే బగ్గు లక్ష్మణరావు జమ్ము జంక్షన్ శంఖారావం యాత్ర బస వద్ద నారా లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ ఇన్‌చార్జి బగ్గు రమణమూర్తి, ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడుతో పాటు కలిసి అభినందించారు.

## అప్పుల ఊబిలోకి నెట్టేశారు



**అరసవల్లి/క్రైమ్:** నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో ప్రభుత్వ ఆస్తులను దోచుకున్న సీఎం జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారని మాజీ ఎమ్మెల్యే, శ్రీకాకుళం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుండ లక్ష్మీదేవి ఆరోపించారు. మళ్లీ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల సత్తా చంద్రబాబుకు మాత్రమే సాధ్యమన్నారు. శ్రీకాకుళంలో శంఖారావం సభలో మాట్లాడుతూ.. టీడీపీ క్రమశిక్షణకు మారుపేర న్నారు. టీడీపీ హయాంలో ఎవరిపై దాడులు, లేదా ఆస్తుల విధ్వంసం చేసిన చరిత్ర లేదని చెప్పా రు. ప్రజాస్వామ్య పాలనకు కట్టుబడి పరిపాలన సాగించిన పార్టీ టీడీపీ అన్నారు. లోకేశ్ మంత్రిగా ఉన్నప్పుడు శ్రీకాకుళానికి తాగునీటి ప్రాజెక్టు మంజూరు చేశారని, కళింగపట్నం ఎత్తిపోతల పథకం ప్రారంభించి 80 శాతం పనులు కూడా పూర్తి చేశామని, కానీ 56 నెలల వైసీపీ పాలనలో మిగతా 20 శాతం పనులను కూడా పూర్తి చేయలేదన్నారు. ఒక్కచాన్స్ అని అడిగిన జగన్‌రెడ్డికి ఓటేసిన పాపానికి రాష్ట్రాన్ని దోచేశారని ఆరోపించారు. మళ్లీ ఓటేస్తే మన పొలాలు, ఆస్తులను కూడా లాక్కో వడం ఖాయమన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన అభ్యర్థులను ప్రజలు గెలిపించడం ద్వారా మాత్రమే మనం రాష్ట్రాన్ని కాపాడుకోగలమని, ప్రజలంతా తమ వంతు బాధ్యతగా టీడీపీని గెలిపించాలని కోరారు.

## తమ్మినేనికి రిటర్న్ గిఫ్ట్ ఇస్తా

**● టీడీపీ జిల్లా అధ్యక్షుడు రవికుమార్**



**ఆమదాలవలస:** స్పీకర్ తమ్మినేని సీతారాంకు రానున్న ఎన్నికల్లో రిటర్న్ గిఫ్ట్ ఇస్తా.. కాస్కోవాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ సవాల్ విసిరారు. పడిలేచిన కెరటం, ఉప్పెనలా విజృంభిస్తున్న యువనేత లోకేశ్ శంఖారావంతో జగన్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.లక్ష కోట్లు దిగమింగి 16 నెలలు చిప్ప కూడు తిన్న సైకోతో ఈరోజు మనం యుద్ధం చేస్తున్నామన్నారు. ఒక్కచాన్స్ టైమ్ అయిపోయిందని తెలిపారు. 2014-19లో 50 ఏళ్లలో ఒకనేత చేయలేని పనులను చంద్రబాబు నేతృత్వంలో తాను చేసి చూపిం చానన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించానని, రోడ్డులేని గ్రామాలకు రహదారి వేశా మని చెప్పారు. ఇంకా మిగిలిపోయిన 34 గ్రామాలకు లోకేశ్ మంత్రిగా ఉన్నప్పుడు రూ.40 కోట్లు మంజూరు చేసినట్లు గుర్తుచేశారు. ఆమదాలవలసలో తాగడానికి నీళ్లు లేని పరిస్థి తుల్లో 22 వార్డులకు నీరిచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. మునిసిపాలిటీలో తాగునీటికి నాడు రూ.65 కోట్లు మంజూరు చేయిస్తే పూర్తి చేయలేని చేతగాని వ్యక్తి సీతారాం అన్నారు. టీడీపీ హయాంలో 3,250 ఇళ్లు మంజూరు చేయించామని, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. లోకేశ్ పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్నప్పుడు నాగావళి, వంశధార నదుల నుంచి నీరందించాలని రూ.276 కోట్లు మంజూరు చేస్తే చేతగాని దద్దమ్మ ఎమ్మెల్యే వాటిని రద్దుచేసి కమీషన్ల కోసం ఇప్పుడు పైపులైన్లు అంటున్నారని విమర్శించారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిఇంటికి నాగావళి, వంశధార నీరందిస్తామన్నారు. నీతిగా పనిచేసినందుకు తనపై కేసులు పెట్టారని, ఈరోజు తొమ్మిది కేసులు ఉన్నాయన్నారు. ఎన్ని కేసులు పెట్టినా సిద్ధాంతం మార్చుకోనన్నారు. అన్యాయంగా కేసులు పెట్టిన పోలీసులను చట్టం ప్రకారం శిక్షిస్తామన్నారు. శ్రీకాకుళం నుంచి ఆమదాలవలసకు పది కిలోమీటర్లు రోడ్డు వేయలేని అసమర్థుడు సీతారాం అభివృద్ధి చేశానంటున్నాడని రవికుమార్ ఎద్దేవా చేశారు. అబద్ధాల కోరు జగన్ ఆమదాలవలస సుగర్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తానని చెప్పి మాట తప్పి మడమ తిప్పాడన్నారు.

## దోపిడీలో కృష్ణదాస్ కుటుంబం

**● మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట:** వైసీపీ పాలనలో ఇక్కడి ఎమ్మెల్యే కృష్ణదాస్ కుటుంబం దోపిడీకి పాల్పడుతోందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. నియోజవర్గంలో ఇసుక దోపిడీకి పాల్పడి ప్రజాధనం దుర్వినియోగం చేశారన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులను అమ్ముకోవడమే కాకుండా.. అధి కారుల బదిలీలకు కూడా డబ్బులు వసూలు చేశారని ఆరోపిం చారు. టీడీపీ హయాంలో మంజూరై పూర్తయిన పనులకు రంగులు వేసి ప్రారంభించిన ఘనత వైసీపీ నాయకులకే చెందుతుం దన్నారు. బొంతు ఎత్తిపోతల పథకం 62 శాతం, శ్రీముఖలింగం తాగునీటి పథకం 70 శాతం పూర్తి చేస్తే నేటికి కూడా ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేని దద్దమ్మ ప్రభుత్వం ఉందన్నారు. ఎర్రన్నాయుడు చిల్డ్రన్ పార్కును కబ్జా చేసేందుకు వైసీపీ నాయకులు ప్రయత్నించారని ఆరోపించారు.

### చెరువులు లూటీ చేస్తున్నారు

అధికార పార్టీ నాయకులు పట్టణంలోని చెరువులను లూటీ చేస్తున్నారు. నరసన్న చెరువును వైసీపీ నాయకులు ఆక్రమించుకొని అమ్ముకుంటున్నారు. నరసన్నపేట పంచాయతీ కార్యాలయాన్ని వైసీపీ కార్యాలయంగా మార్చేశారు. కోట్లాది రూపాయలతో సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసినా అవి వెలగడం లేదు. పోలాకి మండల మత్స్యకారుల సమస్యలను పెడచెవిన పెట్టారు. బుడితిలో ఇళ్ల పట్టాలు ఎక్కడిచ్చారో తెలియని పరిస్థితి. నరసన్నపేటలో వైసీపీ ఆక్రమణ దారులపై రెడ్‌బుక్‌లో ఒక పేజీ కేటాయించాలి.

*బలగ ప్రవీణ్, జనసేన కన్వీనర్, నరసన్నపేట*



విజిల్ వేస్తూ...

### తాడేపల్లి దొరను తరిమికొట్టాలి

ఒక్క అవకాశమని అడిగితే ఇచ్చినందుకు రాష్ట్రాన్ని ఈ స్థితికి తీసుకువచ్చారు. మరో అవకాశం ఇస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలు అర్థం చేసుకోవాలి. రానున్న ఎన్నికల్లో తాడేపల్లి దొర జగన్ రెడ్డిని తరిమికొట్టాలి. మరో రెండు నెలల్లో ఎన్నికలు రానున్నాయి.. జనసేన, టీడీపీ నేతలు, కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేసి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకోవాలి. ఓటు అనే ఆయుధంతో సైకో సర్కార్‌కు బుద్ధి చెప్పాలి. ఆదిశగా ప్రతి ఒక్కరూ అడుగు వేయాలి

*కోరాడ సర్వేశ్వరరావు, జనసేన ఇన్‌చార్జి, శ్రీకాకుళం*



టీడీపీ అభిమాని జలుమూరు మండలం రావిపాడుకు చెందిన పి.సత్యనారాయణ తయారుచేసిన నాగలితో లోకేశ్



శ్రీకాకుళంలో టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి నమస్కరిస్తున్న నారా లోకేశ్, గుండ లక్ష్మీదేవి



నరసన్నపేటలో అభిమానులతో లోకేశ్ కరచాలనం



ఉత్సాహంగా సమర శంఖారావానికి వెళుతున్న మహిళలు

### పాతపట్నం చేరుకున్న లోకేశ్

పాతపట్నం: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పాతపట్నం చేరుకున్నారు. మంగళవారం శంఖారావం కార్యక్రమంలో పాల్గొనున్న లోకేశ్‌కు మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణమూర్తి, కలమట సాగర్, పార్టీ నాయకులు సోమవారం రాత్రి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన నాయకులకు అభివాదం చేసి పలకరించారు.



లోకేశ్‌కు స్వాగతం పలుకుతున్న కలమట రమణ, సాగర్



మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణకు అభివాదం చేస్తున్న లోకేశ్



మహిళోత్సాహం..

## ఆటో ఢీకొని ఇద్దరికి గాయాలు

**శ్రీకాకుళం క్రైమ్:** అరసవల్లి సమీపంలో ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఆటోఢీకొని గాయపడ్డారు.ట్రాఫిక్ ఎస్ఐ పి.ప్రసాదరావు కథనం మేరకు...చిత్తూరు జిల్లా తిరుపతికి చెందిన కంచి అనంత్ కొంతకాలంగా విశాఖలో ఓ టీదుకాణం నిర్వహిస్తున్నాడు. సోమవారం కోటబొమ్మాళిలో స్నేహితుని వివాహానికి మరో స్నేహితుడు దున్న హేమంతరావుతో కలిసివెళ్లాడు. ఈక్రమంలో అరసవల్లి ఆలయాన్ని దర్శించుకుని శ్రీకూర్మం వెళ్లేందుకు ఆర్చి దాటుతుండగా ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొట్టింది. దీంతో అనంత్, హేమంతరావులకు తీవ్ర గాయాలయ్యాయి.స్థానికుల సాయంతో 108లో వారిని చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. బాధితులిచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేశారు.

### ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధురాలికి...

రోడ్డుపై నడుచుకుని వెళ్తున్న ఓ వృద్ధురాలిని ద్విచక్రవాహనం ఢీకొనడంతో గాయాలయ్యాయి. ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాదరావు కథనం మేరకు... శ్రీకాకుళంలోని మంగువారితోట సమీపంలోని కామాక్షమ్మ ఆలయం వద్ద నివసిస్తున్న దూపాన రమణ తల్లి జడ్పీ సమీపంలో నడుచుకుని వెళ్తోంది. అటుగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఆమె తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు రమణకు సమాచారం ఇవ్వడంతో ఆయన సంఘటన స్థలానికి చేరుకుని తల్లిని రిమ్స్‌కు తరలించాడు. రమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేశారు.

## 22 మద్యం సీసాలు స్వాధీనం

**పాతపట్నం:** స్థానిక ఆలాంధ్రరోడ్ కూడలి వద్ద సోమవారం మద్యం సీసాలు అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన వ్యక్తిపై కేసునమోదుచేసినట్లు ఏఎస్ఐ టి.శ్రీనివాసరావు తెలిపారు. ఈమేరకు 22 మద్యం సీసాలతోపాటు, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

## హద్దు మీరితే భవిష్యత్తు నాశనం: సీఐ

**శ్రీకాకుళం క్రైం:** యువత హద్దు మీరి ప్రవర్తిస్తే కేసులు తప్పవని దీంతో భవిష్యత్తునాశనం అవుతుందని టూటౌన్ సీఐ గుండుమోను ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. టూటౌన్ పరిధిలో సోమవారం రాత్రి పదిగంటల తర్వాత దుకాణాలు మూసివేయించి,మందుబాబులు రోడ్డుపైతిరగకుండా రాత్రిగస్తీ నిర్వహించారు. అర్ధరాత్రి రోడ్లపై తిరిగే యువకులకు సీఐ కౌన్సెలింగ్ చేశారు. యువత చెడు వ్యసనాలకు బానిసై జీవితం పాడు చేసుకోవద్దని సూచించారు.

## అప్రంటీస్ మేళాలో 47 మంది ఎంపిక

**ఎచ్చెర్ల:** ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటీఐలో సోమవారం నిర్వహించిన ప్రధానమంత్రి జాతీయ అప్రంటీస్‌మేళాలో 47మంది ఎంపికయ్యారు.ఎన్ఏసీఎల్, శ్యాంపిస్టన్స్, స్మార్ట్‌కమ్, నాగావళి సాల్వెంట్ ఆయిల్, అరబిందో, సాయి సౌమ్య కమ్యూనికేషన్స్ తదితర కంపెనీల్లో అప్రంటీస్‌కు జిల్లావ్యాప్తంగా 82 మంది ఐటీఐ పూర్తిచేసిన అభ్యర్థులుహాజరయ్యారు. ఈసందర్భంగా ఐటీఐ అడ్మిషన్ల కన్వీనర్, ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకరరావు మాట్లాడుతూ ఐటీఐ ఉత్తీర్ణులైన అభ్యర్థులు తప్పనిసరిగా అప్రంటీస్ చేయాలన్నారు. కార్యక్రమంలో ట్రైనింగ్ ఆఫీసర్లు విద్యాసాగరరావు, కామేశ్వరరావు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఆరో సెమిస్టర్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్

**ఎచ్చెర్ల:** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న ఆరో సెమిస్టర్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ఇవ్వనున్నట్లు వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ ఆరో సెమిస్టర్ చదువుతున్న 5,540 మంది విద్యార్థులకు ఈనెల 15 నుంచి మే 15వ తేదీ వరకు మూడునెలలపాటు ఇంటర్న్‌షిప్ జరుగుతుందని పేర్కొన్నారు. నిర్ధేశించిన విభాగాల్లో విద్యార్థులు ఇంటర్న్‌షిప్ పూర్తిచేయాలని కోరారు.

### మూల్యాంకనం ప్రారంభం

వర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల మూడో సెమిస్టర్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం జిల్లాలోని ఆరు కేంద్రాల్లో సోమవారం ప్రారంభమైందని వీసీ తెలిపారు. శ్రీకాకుళంలోని ప్రభుత్వ, మహిళా డిగ్రీ కళాశాలలు, గాయత్రీ (మునసబుపేట), నరసన్నపేట, టెక్కలిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో, జీసీఎస్ఆర్ కళాశాల(రాజాం)లో ఈనెల 21వ తేదీ వరకు మూల్యాంకనం జరుగుతుందని పేర్కొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**నందిగాం:** మండలంలోని పలు గ్రామాల్లో మృతిచెందిన వారి కుటుంబాలను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సోమవారం పరామర్శించారు. నందిగాం దిగువ బీసీకాలనీ, మెట్టవీధి, ఎస్సీ వీధులకు చెందిన నక్క బాలకృష్ణ, ఇప్పిలి పాపారావు యాదవ్, మట్ట సతీష్, బరడ అప్పారావు, కొన్న సోమయ్య కుటుంబాలను పరామర్శించి సంతాపం తెలిపారు. మణిగాంలో టీడీపీ కార్యకర్త యర్ర కొండలరావు కుమారుడు రఘురాజు మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని, పెంటూరులో సనపల కృష్ణమూర్తి కుటుంబాన్ని అచ్చెన్న పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలిపారు.

## కొండపై ఆక్రమణలు తొలగించాలి

**వజ్రపుకొత్తూరు:** గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నా పూర్తిస్థాయి ఏఈ లేకపోవడంతో సమస్యలను ఎవరికి చెప్పాలో తెలియడం లేదని పలువురు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఉప్పరపల్లినీలవేణి అధ్యక్షతన మండలసమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా పలువురు వైసీపీ సర్పంచ్‌లు మాట్లాడుతూ.. విద్యుత్ సమస్యలు తీర్చకుంటే సమావేశాలకు వచ్చేదిలేదని సైనూరు,కొత్తపేట, మెట్టూరు సర్పంచ్‌లు అట్టాడ గోపి, రాజు, అప్పారావు స్పష్టంచేశారు.నారాయణపురంలోని కొండ ఆక్రమణ తొలగించాలని పెద్దబొడ్డపాడు సర్పంచ్‌టి.డిల్లీరావు వినతిపత్రం అందించారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులపై కలెక్టరుకు ఫిర్యాదు చేయనున్నట్లు ఎంపీపీ తెలిపారు. అక్కుపల్లిలో నాడు-నేడు పనులు ఈనెల 20లోగా ప్రారంభించకుంటే విద్యార్థులతో కలిసి నిరసనతెలుపుతామని సర్పంచ్ రామలింగం పేర్కొన్నారు. సమావేశంలో జడ్పీ వైస్‌చైర్మన్ పాలిన శ్రావణి, ఎంపీడీవో తిరుమలరావు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా పనిచేయండి

**మెళియాపుట్టి:**రాష్ట్రంలో రాక్షసపాలన నుంచి విముక్తి కలిగించేందుకు టీడీపీ-జనసేననాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి గేదెల చైతన్య కోరారు. గొప్పిలిలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు.సూపర్-6 మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. అనంతరం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త పొందర కేశవరావు కిడ్నీ వ్యాధితో బాధపడుతుండగా ఆయనకు రూ.10 వేలు అందించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు దుక్క బాలరాజు, ప్రసాద్, సవలాపురం చంటి, తారకేశ్వరావు పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**టెక్కలి:** వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, ముఖ్యంగా అధ్యాపక వృత్తిలో ఉన్నవారు నిరంతర పఠనం అలవరచుకోవాలని సెంచూరియన్ యూనివర్శిటీ, విజయనగరం చాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు అన్నారు. అటల్ అకాడమీ, ఐతమ్‌కళాశాల ఈసీఈ విభాగం సంయుక్తంగా 'స్పీచ్ సిగ్నల్ ప్రొసెసింగ్ యూజింగ్ మిషన్ లెర్నింగ్ ఆల్గోరిథమ్స్' అనే అంశంపై సోమవారం ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ వీవీ నాగేశ్వరరావు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ డి.విజయ్‌కుమార్, డీన్ డి.ఆజాద్, అధ్యాపకులు డాక్టర్ బి.రామారావు, ఇ.జయ, ఎ.జయలక్ష్మి, జె.స్వాతి పాల్గొన్నారు.

## 65 మందికి కంటి పరీక్షలు

**రణస్థలం:**రణస్థలంలోని బ్రాహ్మణవీధిలో నిర్వహించిన శిబిరంలో 65 మందికి పరీక్షలు నిర్వహించి 17 మంది శస్త్రచికిత్సకు ఎంపికచేశారు. వీర్ని శస్త్రచికి త్స నిమిత్తం శ్రీకాకుళం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో పారామెడికల్ అప్తాలమిక్ అధికారి ఎస్.కల్యాణి పాల్గొన్నారు.

## అప్సా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కృష్ణమూర్తిరెడ్డి

**ఇచ్ఛాపురం:** ఇచ్ఛాపురంలోని శాంతినికేతన్ పాఠశాల అధ్యక్షుడు దక్కత కృష్ణమూర్తిరెడ్డి ఏపీరాష్ట్ర ప్రైవేట్‌స్కూళ్ల అసోసియేషన్(అప్సా) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు ●**టెక్కలి:** ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా స్థానికఅమ్మఒడి పాఠశాల డైరెక్టర్ బరాటంశ్రీనివాసరావు ఎన్నికయ్యారు. తిరుపతిలో జరిగిన అసోసియేషన్ సమా వేశంలో ఈ మేరకు ప్రకటించారు.

## బంద్‌ను విజయవంతం చేయండి

**పలాసరూరల్:** దేశవ్యాప్తంగా ఈనెల 16న నిర్వహించనున్న పారిశ్రామిక సమ్మెను విజయవంతంచేయాలని ఏఐకేఎంఎస్, పీవోడబ్ల్యూ, ప్రజాసంఘాల నాయకులు కోరారు. మాకన్నపల్లిలో సోమవారం బంద్‌పై ప్రచారం నిర్వహించారు. కార్పొరేట్లకు మేలు చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరి స్తోందని విమర్శించారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకుడు గొరకల బాలకృష్ణ, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.కుసుమ, కుత్తుమ హేమలతన, రాపాక మాధవరావు, పి.మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## చంద్రబాబును విమర్శించే స్థాయి మంత్రికి లేదు

● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు



మాట్లాడుతున్న వజ్జ బాబూరావు, పీరుకట్ల విఠల్‌రావు

**పలాస:** టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, నారా లోకేశ్, గౌతు శివాజీ, శిరీష కుటుంబాలను మంత్రి అప్పల రాజు విమర్శించడం సిగ్గుచేటని, వారిని విమర్శించే స్థాయి మంత్రికి లేదని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, జిల్లా కార్యదర్శి పీరుకట్ల విఠల్‌రావు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ ఎన్నికల శంఖారావం సభ విజయవంతం కావడంతో మంత్రి ఓర్వలేక చౌకబారు విమర్శలు చేస్తున్నారన్నారు. సీఎం జగన్ మెప్పుకోసమే మంత్రి తమ నాయకులను తూలనాడుతున్నారని, డాక్టర్‌గా హుందాగా ఉండాలే తప్ప యాక్టర్‌గా వెకిలివేషాలు వేయవద్దని సూచించారు. తమ నాయకుడి సభ ముగియకముందే పోటీ సమావేశం నిర్వహించి విమర్శలు చేయడం సరి కాదని, నాయకులు మంత్రికి వేసిన ప్రశ్నలు ఏమిటి మీరిచ్చిన సమాధానం ఏమిటని ప్రశ్నించారు. ఐదేళ్లలో మంత్రి ఆస్తులు కూడబెట్టుకున్నారని, అంత ధనం సంపాదన వెనుక రహస్యం చెప్పాలని డిమాండ్ చేశారు. అవినీతిపై సమాధానం చెప్పమంటే మంత్రి అసహనంతో వ్యంగ్య లేఖలు రాయడాన్ని ప్రజలు గుర్తించారని, ప్రజాక్షేత్రంలో వైసీపీ ఓటమి ఖాయమన్నారు.

## 'శంఖారావం'తో వైసీపీలో గుబులు

● కాళింగ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ హేమబాబుచౌదరి



మాట్లాడుతున్న దువ్వాడ హేమబాబుచౌదరి

**పలాస:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఎన్నికల శంఖారావం యాత్ర పలాసలో విజయవంతం కావడంతో వైసీపీ నేతల్లో గుబులు పుట్టిందని కాళింగ సంక్షేమసంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ, టీడీపీ సమన్వయకర్త దువ్వాడ హేమబాబు చౌదరి అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.. ఓటమి భయంతోనే టీడీపీ నేతలపై సోషల్ మీడియాలో వికృత పోస్టులు పెడు తున్నారని విమర్శించారు. టీడీపీ నేతలపై మంత్రి అప్పలరాజు, వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలు అర్థరహితమన్నారు. లోకేశ్ జిల్లాలో ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తూ కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపుతున్నారన్నారు. ఎన్ని నిర్బంధాలు విధించినా పలాస సభకు ప్రజలు, మహిళలు తరలిరావడం శుభపరిణామమని, దీంతో వైసీపీ నేతల్లో వణుకుపుట్టిందన్నారు. మంత్రి అప్పలరాజు ఓటమి ఖాయమని, దీంతోనే తమ నాయకులపై విమర్శలు చేస్తున్నారని, వీటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.

## కూటమి గెలుపునకు కృషిచేయండి: అచ్చెన్న

**టెక్కలి:** రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి కూటమి గెలుపునకు కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. సోమవారం నిమ్మాడలో ఆయన్ను మామిడి రాము, దోని బుజ్జి, కాశీ బెహరా, గండి చంద్రరావు కలిశారు.

### టీడీపీలో భారీ చేరికలు



సంతబొమ్మాళి: టీడీపీలో చేరిన లింగూడు పంచాయతీ వైసీపీ నేతలతో అచ్చెన్న

**సంతబొమ్మాళి:** లింగూడు, ఉమ్మిలాడ పంచా యతీలకు చెందిన వైసీపీ నాయకులు పెద్ద ఎత్తు న టీడీపీలో చేరారు. సోమవారం వారికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. లింగూడు పంచాయతీకి చెందిన బొంగు అప్పారావు, గిన్ని సత్యం, పరపటి దానయ్య, జీరు కృష్ణారావు, మోన గురుమూర్తి, గిన్ని శ్రీరాములు, మోస శ్రీరాములుటీడీపీలో చేరారు. అలాగే ఉమ్మిలాడ పంచాయితీకి చెందిన డి.దుర్గారావు,లక్ష్మి, కె.లక్ష్మణ, డి.లక్ష్మణ, ఎ.దానేషు, ఎల్.మాధవరావు, ఎం.లక్ష్మీనారాయణ, కె.రాంబాబు, డి.చిన్నారావు, శంకరరావు, రాహుల్, బి.కాళిదాసు, సీహెచ్ లక్ష్మణరావు, ఎం.అప్పలస్వామి, ఎస్.కేశవరావు, వి.గణేష్‌తో పాటు 25 కుంటుంబాలు వైసీపీ వీడి టీడీపీలో చేరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు జీరు భీమారావు, మాజీపీఏసీఎస్ అధ్యక్షుడు అట్టాడ రాంప్రసాద్, వారాధి చంటి పాల్గొన్నారు.

### మాజీ కౌన్సిలర్లతో సహా 100 మంది..



టీడీపీలో చేరిన మాజీ కౌన్సిలర్లు, నాయకులు

**పలాస/కాశీబుగ్గ:** మాజీ కౌన్సిలర్లు మర్రి రోజాతో పాటు ఆమె భర్త మర్రి వేణుగోపాలరావు, దుబ్బ చిన్న మ్మ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మీల జోగారావుతో 100 మంది వైసీపీ నేతలు, కార్య కర్తలు సోమ వారం టీడీ పీలో చేరారు. వీరికి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష పార్టీ కండు వాలు వేసి ఆహ్వానించారు. 12 వార్డు పల్లివీధి, ఎస్సీ వీధులకు చెందిన వీరంతా టీడీపీలో చేరడంతో వైసీపీలో సగం ఖాళీ అయ్యింది. కార్యక్ర మంలో టీడీపీనాయకులు వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు, గాలి కృష్ణారావు, గురిటి సూర్యనారాయణ, టంకాల రవిశంకర్‌గుప్తా, నాగరాజు, సప్ప నవీన్, అంబటి కృష్ణమూర్తి, దడియాల నర్సింహులు పాల్గొన్నారు.

## 'రథసప్తమి' విజయవంతంగా నిర్వహించండి

● కలెక్టర్ మంజీర్ జిలానీ సమూన్ అధికారులకు ఆదేశం



మాట్లాడుతున్న కలెక్టర్ మంజీర్ జిలానీ సమూన్

**కలెక్టరేట్:** అరసవల్లి సూర్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఈనెల 16న రథసప్తమి వేడుకల ఏర్పాట్లను అన్ని శాఖల సమన్వయంతో నిర్వహించి వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ మంజీర్ జిలానీ సమూన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో రథసప్తమి వేడుకల ఏర్పాట్లపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. 15వ తేదీ రాత్రి 12.30 నుంచి భక్తులకు దర్శనాలు ప్రారంభమవుతాయని, వేలాదిగా వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా చర్యలను తీసుకోవాలన్నారు. నిరంతర విద్యుత్తు అందేలా ఏర్పాటుచేయాలని, ముందస్తు జనరేటర్లు అందుబాటులో ఉం చుకోవాలని, దివ్యాంగులు, వృద్ధుల కోసం వీల్ ఛైర్‌లు ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరం సీసీ కెమెరాలు పనిచేసేలా, కమాండ్ కంట్రోల్ రూమ్‌లో రెవెన్యూ, దేవదాయ సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండేలా, 80 అడుగుల రోడ్డులో వాహనాల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేయాలని, ఇంద్రపుష్కరిణి పరిసరాల్లో లైటింగ్ ఏర్పాట్లు చేసి, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఎస్పీ రాధిక, మునిసిపల్ కమిషనర్ తమీమ్ అన్సారియా, డీఎఫ్‌వో నిషాకుమారి, డీఆర్వో ఎం.గణపతిరావు, ఆర్డీవో సీహెచ్ రంగయ్య, ఆలయ ఈవో, డీసీ రమేష్‌బాబు, ఎండోమెంట్ ఆర్జేసీ విజయకుమార్, సహాయ కమిషనర్ డీవీవీ ప్రసాద్ పట్నాయక్, డీఎంహెచ్‌వో బి.మీనాక్షి, ట్రాఫిక్ సీఐ అవతారం పాల్గొన్నారు.

### పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించండి

జిల్లాలో మార్చి 18 నుంచి జరిగే పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ మంజీర్ జిలానీ సమూన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. జిల్లా నుంచి 30,574 మంది విద్యార్థులకు 145 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఏడు ఫ్లైయింగ్ స్క్వాడ్లు, 145 చీఫ్ సూపరింటెండెంట్లను నియమించామని చెప్పారు. విద్యార్థులు సమయానికి కేంద్రాలకు చేరుకునేలా బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ సహాయ కమిషనర్ లియాఖత్ ఖాన్ పరీక్షల నిర్వహణపై వివరాలను కలెక్టర్‌ను వివరించారు.

### విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశం కల్పించాలి

డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ చేసుకునేందుకు తక్షణమే అవకాశం కల్పించాలని కలెక్టర్ మంజీర్ జిలానీ సమూన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కేటాయింపుపై బీఆర్ అంబేడ్కర్ వర్శిటీ రిజిస్ట్రార్ బి.అడ్డయ్యతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2021-22 డిగ్రీ విద్యార్థుల ఇంటర్న్‌షిప్‌కు ప్రభుత్వ శాఖాధిపతులకు కేటాయించిన విధంగా విద్యార్థులను తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం 5,445 మంది విద్యార్థులకు 27 శాఖలకు కేటాయించామని, ఇందులో 2000 మంది సచివాలయాకు, 1770 మంది విద్యాశాఖకు, 452 మందిని వైద్యారోగ్యశాఖకు కేటాయించామని చెప్పారు.

## శంఖారావం సభా స్థలం పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న వెంకటరమణమూర్తి

**పాతపట్నం:** టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేశ్ శంఖారావంయాత్రను జయప్రదం చేయాలనిమాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గఇన్‌చార్జి కలమట వెంకట రమణ మూర్తి కోరారు. మంగళవారం స్థానిక శ్రీనివాసరియల్ ఎస్టేట్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న శంఖారావం సభా స్థలాన్ని సోమవారం పరిశీలించా రు. వచ్చే నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ పాల్గొన్నారు.

## విధానాలు నచ్చక వైసీపీని వీడుతున్నా: పైల

**నందిగాం:** ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త పేడాడ తిలక్ విధానాలు నచ్చక వైసీపీ పార్టీని వీడుతున్నానని ఆ పార్టీ నాయకుడు, పెద్దబాణాపురం సర్పంచ్ ప్రతినిధి పైల రమేష్‌నాయుడు తెలిపారు. సోమవారం పెద్దబాణాపురంలో విలేకరులతో మాట్లాడుతూ మంచి ఆశయాలు కలిగిన ఎందరో జిల్లాకోసం అహర్నిశలు కృషి చేశారని, ఇటువంటి ద్వంద్వవైఖరి, రాజకీయ విభేదాలు సృష్టించే ఇటువంటి నాయకు లను చూడలేదన్నారు. అభివృద్ధిని విస్మరించి తొత్తులను పెట్టుకుని కమీషన్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ పదవిలో శ్రీనివాస్ త్రిశంకు స్వర్గంలో విహరిస్తుంటే, కాళింగ కార్పొరేషన్ ఛైర్మన్ తిలక్ కులస్థులకు చేసిందేమీ లేదన్నారు. 80శాతం వంశధారపై ఆధారపడ్డ రైతులకు సకాలంలో నీరు అందించలేని పరిస్థితి ఏర్పడిందని, దీంతో ఇబ్బందులకు గురయ్యారని ఆవేదనవ్యక్తంచేశారు. త్వరలో నిర్ణయాన్ని ప్రకటిస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఖాతాదారులకు చేరువగా సేవలు

● ఇండియన్ బ్యాంక్ ఫీల్డ్ జనరల్ మేనేజర్



మాట్లాడుతున్న గణేష్ రామన్

**టెక్కలి:** టెక్కలి ప్రాంతంలో ఖాతాదారులకు చేరువగా సేవలను విస్తరించినట్లు ఇండియన్ బ్యాంక్ ఫీల్డ్‌జనరల్ మేనేజర్ గణేష్‌రామన్ తెలిపారు. సోమవారం టెక్కలిలో ఇండియన్ బ్యాంక్ 51వ శాఖను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జోనల్ మేనేజర్ ఏకేపూర్వే, మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భంగా గణేష్‌రామన్ మాట్లాడుతూ ఇండియన్ బ్యాంక్‌వ్యాపారం రూ.11.64లక్షల కోట్లు అధిగమించిందని, అన్ని పారామీటర్లలో నెంబర్ వన్‌స్థానంలో హైదరాబాద్ నిలిచిందన్నారు. అనకాపల్లి, అల్లూరి సీతారా మరాజు, మన్యం,విశాఖ, విజయనగరం, శ్రీకాకుళంజిల్లాల్లో 50 శాఖల్లో రూ. 9,600 కోట్ల వ్యాపారం నిర్వహించారన్నారు. 2023-24 మూడో త్రైమాసికంలో ఇండియన్ బ్యాంక్, విశాఖ జోన్ రూ.85 కోట్లకు పైబడి వ్యవసాయ, బంగారు రుణాల కోసం రూ.255 కోట్లు పైబడి స్వయంశక్తి సంఘాలకు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్, పారిశ్రామికవేత్త జామి నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై తక్షణం స్పందించాలి

**ఎల్.ఎన్.పేట:**గ్రామాల్లో ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వచ్చే సమస్యలపై అధికారులు తక్షణం స్పందించాలని పలువురు సభ్యులు కోరారు. ఎల్.ఎన్.పేటలో ఎంపీపీఆర్.జ్యోతిలక్ష్మి అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో వీధి దీపాలు వెలిగించేందుకు కొత్త స్తంభాలు వేయాల్సి ఉన్నా ఏఈ వెంకటేశ్వరరావు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చింతలబడవంజ సర్పంచ్ వి.లక్ష్మి నిలదీశారు. కార్య క్రమంలో జడ్పీటీసీ కె. త్రినాధులు, పీఏసీఎస్ అధ్యక్షుడు కె.కృష్ణారావు, ఎంపీడీవో జి. గిరిబాల పాల్గొన్నారు.

## సన్యాసిపేటను సందర్శించిన ట్రైకార్ డీజీఎం

**టెక్కలి:**లింగాలవలస పంచాయతీ సన్యాసిపేటను సోమవారం ట్రైకార్ డీజీఎం ప్రభాకరరావు సందర్శించారు. ప్రభుత్వమే భూమిని కొనుగోలు చేసి పంచాలని గిరిజన రైతులు కోరిన నేపథ్యంలో అప్పటి ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కుంభా రవిబాబు ఈ గ్రామానికి వచ్చి గిరిజనులతో మాట్లాడి హామీఇచ్చారు.అయితే ఆ హామీ అమలుకు నోచుకోకపోవడంతో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి ఫిర్యాదుచేశారు.జాతీయషెడ్యూల్ తెగల కమిషన్ సన్యాసిపేట గ్రామాన్ని సందర్శించి గిరిజనులు సాగుచేస్తున్న భూమి వివరాలు ఆరాతీశారు. ఈ నేపథ్యంలో ట్రైకార్ డీజీఎంతోపాటు ఏపీవో రోసిరెడ్డి, ఈవోపీఆర్డీ సోమవారం గిరిజనులతో గ్రామసభ నిర్వహించారు.కార్యక్రమంలో వాబ యోగి, ఫిర్యాదు దారులు నానుపురం చిన్నారావు, చింతల బాలరాజు, తంప తవిటినాయుడు పాల్గొన్నారు.

## డిప్యూటీ డీఈవోగా విజయకుమారి

**టెక్కలి:** టెక్కలిడిప్యూటీ డీఈవోగా ఆర్.విజయకుమారి సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు. అనంతరం కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం బాలిక, బాలుర ఉన్నత పాఠశాలలను సందర్శించి లిప్ ప్రోగ్రాంను పరిశీలించారు. ఆమెతో పాటు హెచ్‌ఎం ఎం.శోభారాణి, ఎ.నాగభూషణం పాల్గొన్నారు.

## ఆదిత్యాలయంలో సహస్ర కలశ స్నాపనం

**అరసవల్లి:** అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో సోమవారం ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో కుంభ సంక్రమణం పురస్కరించుకుని అనివెట్టి మండపంలో సహస్ర కలశ స్నాపనం కార్యక్రమం నిర్వహించారు.కాగా స్వామివారిని దేవదాయశాఖ రాజమహేంద్రవరం ప్రాంతీయ జాయింట్ కమిషనర్ విజయరాజు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జోనల్ హెడ్ జి.సంతోష్ ప్రభు, శ్రీకాకుళం రీజినల్ హెడ్ ఎంవీ తిలక్, జిల్లా నూతన క్రైమ్ ఏఎస్పీ ఉమామహేశ్వరరావు వేర్వేరుగా దర్శించుకున్నారు. వారికి అర్చకులు స్వాగతం పలికివేదమంత్రాలతో ఆశీర్వదించారు. వారికి స్వామివారి జ్ఞాపికలనుఈవో రమేష్‌బాబు, గతఈవో హరిసూర్యప్రకాష్, ప్రధాన అర్చకులు శంకరవర్మ, కృష్ణమాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ చక్రవర్తి అందజేశారు.

### నేడు రథసప్తమి ఏర్పాట్లపై పాలకమండలి సమావేశం

అరసవల్లి సూర్యనారాయణ స్వామివారి ఆలయంలో మంగళ వారం రథసప్తమి ఏర్పాట్లపై పాలకమండలి సభ్యుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఈవో రమేష్ ఒకప్రకటనలో పేర్కొన్నారు.పాలకమండలి ఛైర్మన్ ఇప్పిలి జోగి సన్యాసి శర్మ అధ్యక్షతన జరిగే సమావేశానికి సభ్యులంతా హాజరుకావాలని కోరారు.

### వేణుగోపాలస్వామి ఆలయం ప్రతిష్ఠా మహోత్సవాలు

**జి.సిగడాం:**సంతవురిటిలో పునర్నిర్మించిన వేణుగోపాలస్వామిఆలయ, కళా వాహన (పునఃప్రతిష్ఠ) ప్రతిష్ఠా మహోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయిమూడురోజులపాటు జరగనున్న ప్రతిష్ఠామహోత్సవాల్లో స్వామివారికి ప్రత్యేక పూజతోపాటు హోమాలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు ధర్మకర్త బాలబొమ్మ శ్రీనివాసరావు తెలిపారు.

### శ్వేతగిరిపై ఆలయాల ప్రతిష్ఠా మహోత్సవం

**గార:**శ్వేతగిరిపై వీరవసంతేశ్వరాలయం వద్ద నిర్మించిన అయ్యప్ప, అభయ ఆంజనేయస్వామిఆలయాలు ప్రతిష్ఠా మహోత్సవం సోమవారం జరిగింది. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు మహేంద్రాడ రవికుమార్‌శర్మ వసుంధర దంపతుల ఆధ్వర్యంలో విష్వేశ్వర పూజ, పుణ్యాహవాచనం, దీక్షాదారణ, గోపూజ, మండప ఆవాహ నం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుండ భాస్కరరా వు, సర్పంచ్ కొంక్యాన ఆదినారాయణ పాల్గొన్నారు.

## 25 శాతం సీట్లకోసం దరఖాస్తులు ఆహ్వానం

**కంచిలి:** ఏపీ ప్రైవేట్(అన్-ఎయిడెడ్) పాఠశాలల్లో ఆర్టీఈ యాక్ట్ -2009 ప్రకారం పేదవిద్యార్థులకు ఒకటో తరగతిలో చేరే విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్లు లాటరీ పద్ధతిలో కేటాయించేందుకు షెడ్యూల్ విడుదలచేశారని ఎంఈవో శివరాంప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపా రు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 23 నుంచి మార్చి 14లోగా దర ఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అనాథల పిల్లలు, హెచ్ఐవీ బాధిత పిల్లలకు, దివ్యాంగులకు ఐదు శాతం, ఎస్సీలకు పది శాతం, ఎస్టీలకు నాలుగు శాతం, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు (బీసీ, మైనార్టీ, ఓసీ) ఆరు శాతం సీట్లు కేటాయించారని తెలిపారు.

## బైపాస్ ఏర్పాటు చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వ్యాపారులు

**రణస్థలం:** జాతీయ రహదారివిస్తరణలో భాగంగా రణస్థలంలో ఫ్లైఓవర్‌వద్దని, బైపాస్ ఏర్పాటుచేయాలని వ్యాపారులు, స్థానికులు కోరారు. ఈ మేరకు ఫ్లైఓవర్‌కు సంబంధించి సర్వేచేస్తే అడ్డుకుంటామని తెలిపారు. గతంలో బైపాస్‌కు సర్వేచేశారని చెప్పారు. బైపాస్ ఏర్పాటు చేయాలని సోమవారం తహసీల్దార్ రామారావుకు వినత పత్రం అందజేశారు. కార్యక్రమంలో డీజీఎం ఆనందరావు,డి.బుజంగరావు, జేఆర్‌పురం సర్పంచ్ బవిరి రమణ, డి.రామారావు, యుగంధర్, పిన్నింటి సత్యంనాయుడు, మీసాల బంగారనాయుడు, బ్రహ్మాజీ, గుప్త పాల్గొన్నారు.

## అప్రంటీస్ విధానం రద్దు చేయాలి



అరసవల్లి: డీఎస్సీ నోటిఫికేషన్ కాపీలను దహనం చేస్తున్న యూటీఎఫ్ నేతలు

**అరసవల్లి :** ఆధునిక అప్రంటీస్ విధానాన్ని రద్దు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్ కోరారు.సోమవారం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్‌లో అప్రెంటిస్ విధానాన్ని పొందు పరచడాన్ని నిరసిస్తూ స్థానిక ఏడురోడ్ల కూడలిలో యూటీ ఎఫ్ ఆధ్వర్యంలో ప్రతులను దహనం చేశారు. ●**నరసన్నపేట:**డీఎస్సీ నోటిఫికేషన్‌లోఅప్రంటీస్ విధానాన్ని ప్రవేశపెట్టడం దుర్మార్గమని యూటీఎఫ్ జిల్లాప్రధానకార్యదర్శి బి.శ్రీరామ మూర్తి అన్నారు. ఎమ్మార్వో వద్ద డీఎస్సీ నోటిఫికేషన్ కాపీలను దహనం చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కె.ఆదినారాయణ, రామారావు, పెద్దవాడు, తిరుమలరావు పాల్గొన్నారు.

## పోలీసు స్పందనకు 32 వినతులు

**శ్రీకాకుళం క్రైమ్ :** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 32 వినతులొచ్చాయి.జిల్లా అదనపుఎస్పీ (అడ్మిన్) ప్రేమ్ కాజల్ వినతులను స్వీకరించారు. ఏఎస్పీ సంబంధిత అధికారులతో మాట్లాడి, త్వరగా న్యాయం చేయాలని ఫోనులో ఆదేశించారు.

### క్రైమ్ ఏఎస్పీగా ఉమామహేశ్వరరావు

జిల్లా అదనపు ఎస్పీ(క్రైమ్)గా బి.ఉమామహేశ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఆయన ఏలూరు జిల్లా నుంచి శ్రీకాకుళం బదిలీపై వచ్చారు.

### డీఐజీని కలుసుకున్న ఎస్పీ

విశాఖరేంజ్ నూతన డీఐజీగా విశాల్‌గున్ని బాధ్యతలు స్వీకరించడంతో సోమవారం ఆయన్ను ఎస్పీ రాధిక కలుసుకున్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో పలు అంశాలపై డీఐజీతో ఎస్పీ చర్చించారు.

## ఎచ్చెర్లలో బంద్ ప్రశాంతం



ఎచ్చెర్లలో మూతపడిన దుకాణాలు

**ఎచ్చెర్ల:** ఎచ్చెర్ల మాజీ సర్పంచ్, వైసీపీ మండల నాయకుడ జరుగుళ్ల శంకరరావుపై జరిగిన హత్యాయత్నానికి నిరసనగా సోమవారం ఎచ్చెర్లలో బంద్ ప్రశాంతంగా జరిగింది. షాపులు, మీసేవా కేంద్రాలు, బ్యాంకులు మూతపడ్డాయి. ఎచ్చెర్ల వీధులు నిర్మానుష్యంగా మారాయి. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. కాగా, హత్యాయత్నానికి నిరసనగా శ్రీకాకుళంలో నిర్వహించిన ర్యాలీకి రాజకీయ పార్టీలకతీతంగా ఎచ్చెర్ల నుంచి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## జేసీఐ కార్యవర్గం ఎన్నిక

**ఇచ్ఛాపురం:**జేసీఐక్లబ్ ఏడోవార్షికోత్సవం పురస్కరించుకుని కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. సోమవారం ఇచ్ఛాపురంలోని కార్యాలయంలో జరిగిన ఎన్నికలో క్లబ్‌అధ్యక్షుడిగా టి.షణ్ముఖరావు,కార్యదర్శిగా సీహెచ్ పవన్, కోశాధికారిగా వి.ప్రేమ్‌సాయి ఎన్నిక య్యారు. కార్యక్రమంలో జేసీఐ జోన్‌అధ్యక్షులు రజిత, సాయి సుధీర్, కె.శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు నవీన్‌కుమార్, డిల్లేష్, రాజ్‌కుమార్, వెచ్చా సంతోష్ పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరి: ఎస్ఐ

**ఇచ్ఛాపురం:** వాహనచోదకులకు హెల్మెట్ తప్పనిసరిఅని పట్టణఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. సోమవారం ఇచ్ఛాపురంలోని మార్కెట్ జంక్షన్‌లో వాహనాలు తనిఖీచేశారు.లైసెన్స్‌రిజిస్ట్రేషన్ పత్రాలులేని వాహనచోదకుల నుంచి అపరాధ రుసుము విధించారు.

## టెక్నికల్ అసిస్టెంట్ మృతికి సంతాపం

**గార:**ఉపాధి పథకంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వేంకటరాజు (56) ఆదివారం రాత్రి శ్రీకాకుళంలో గుండెపోటుతో మృతిచెందారు. ఆయన మృతికి పథకం అధికారులు, సిబ్బంది సంతాపం తెలిపారు.

## 15లోగా ఈ-కేవైసీ చేయాలి: ఏవో

**ఇచ్ఛాపురం:**రబీకి సంబంధించి ఈ-కేవైసీ, ఈ-క్రాప్ ఈనెల15లోగా చేయించుకోవాలని ఏవో టి.భార్గవి తెలిపారు. సోమవారం ఇచ్ఛాపురంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు డి.నూకయ్యరెడ్డి, ఎంపీపీ బోర పుష్ప పాల్గొన్నారు.

## నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

**ఇచ్ఛాపురం:**మండలంలో 21పంచాయతీల్లో 2022 ఏప్రిల్ ఒకటి నుంచి గతఏడాది మార్చి 31 వరకు జరిగిన ఉపాధిపనులపై సామాజిక తనిఖీ ప్రజావేదికను మంగళవారం నిర్వహించనున్నట్లు ఏపీవో పి.శ్రీనివా సరావు ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తప్పక హాజరుకావాలని కోరారు.

## ఆర్బీకే ప్రారంభం

**నరసన్నపేట:**ఏదో యాత్ర పేరుతో నరసన్నపేటకు వచ్చిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ పగటి కలలు కంటున్నాడని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు.సోమవారం జమ్ము, కిల్లాం, మడపాం, కొత్తపేట, నడగాంల్లో జల్‌జీవన్ మిషన్‌లో ఇంటింటికీ కొళాయిలు, ఆర్బీకే, ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేశ్ తనకుతాను సచ్ఛీలునిగా, నిప్పుగా అభివర్ణించుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో ధర్మానకృష్ణ చైతన్య, మురళి, చింతు అన్నపూర్ణ, వాన గోవిందరాజులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ నిరోధక కమిటీ ఏర్పాటు

**రణస్థలం:** మండల స్థాయి బాలల సంక్షేమ, రక్షణ కమిటీ, బాల్య వివాహ నిరోధక కమిటీని సోమవారం ఏర్పాటుచేశారు.కమిటీకి ఎంపీపీ పిన్నింటి రజిని ఛైర్‌పర్సన్‌గా, సీడీపీవో కన్వీనర్‌గా నియమించారు.కార్యక్రమంలో ఎంపీడీవో రమణమూర్తి, ఏవో వి.ధనుంజయరావు, గీత, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు పిన్నింటి సాయికుమార్ పాల్గొన్నారు.